## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు



ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, ఏప్రిల్ 25, 2026 పేజీలు: 6


- అధిక వ్యయంతో ఆర్థికంగా కుదేలు
- కూలీల కొరతతో యంత్రాలకు పెరిగిన డిమాండ్
- గత ఏడాదితో పోలిస్తే పెరిగిన యంత్రాల అద్దె ధరలు



# వరికోత.. అన్నదాతకు భారం



నిజామాబాద్ (ప్రజాజ్యోతి)

దుక్కి దున్నడం నుంచి పంట విక్రయం వరకు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుతున్న అన్నదాతలకు ఆదాయం అంతంతమాత్రంగానే వస్తోంది. ఈ యేడాది యాసంగిలో తెగుళ్లు, వడగళ్ల వానలు నష్టం మిగల్చగా వరి కోతలతో రైతులకు ఆర్థిక మోత పడుతోంది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా వరికోతలు ఊపందుకుంటున్నాయి. యంత్రాల అద్దె ధరలు సైతం కొంత మేర పెరిగాయి. ధాన్యాన్ని కల్లాలకు, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, ఇళ్లలోకి తరలించడానికి రవాణా చార్జీలు సైతం తడిసిమోపెడవుతున్నాయి. ఇంధనం ధరల హెచ్చు తగ్గులను సాకుగా చూపుతూ యంత్రాలు, ట్రాక్టర్ల యజమానులు అద్దె ధరలను పెంచేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. అకాల వర్షాలతో ముప్పు ఉన్న ప్రస్తుత తరుణంలో వ్యయానికి వెనుకాడకుండా వరి కోతలను ముమ్మరం చేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు.

**పెరిగిన యంత్రాల అద్దె ధరలు..**

వరి కోతల కోసం రైతులు ప్రధానంగా యంత్రాలపైనే ఆధారపడుతున్నారు. డిమాండ్ ఎక్కువగా

# కొనుగోలులో జాప్యం

**రామారెడ్డి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్న, తూకం వేయడానికి నోచుకోలేదు. రైతులు యాస ప్రయాసల తో ఇబ్బందులు ఎదుర్కొంటూ భగభగ మండే భానుడి నుండి తమ ప్రాణాలను కాపాడుకుంటూ వారు పండించిన వరి పంటను ఐకెపి కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టి కుప్పలుగా చేసి సుమారు 15 రోజులు గడుస్తున్నప్పటికీ ఆరిన ధాన్యం కుప్పలు చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, ధాన్యాన్ని ఆరబెట్టి తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి రాత్రి పగలు అనక కాపలా కాస్తున్న రైతులు, ఈ గత రెండు మూడు రోజుల నుండి వాతావరణంలో





# 'నామినేటెడ్' ఆశలు

## – ఎట్టకేలకు సహకార సంఘాల ఎన్నికలకు తెర

అధికార పార్టీ కాంగ్రెస్ పల్లె నేతల్లో నామినేటెడ్ ఆశలు ముందుకు వచ్చాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గం నియమించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో జిల్లాలోని సింగిల్‌విండో సభ్యుల్లో నామినేటెడ్ సందడి మొదలైంది. మంత్రివర్గ నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీలోని పెద్దల చుట్టూ

# కొనుగోలులో జాప్యం





మార్పుల వలన కొన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నప్పటికీ రైతుల కష్టార్జితం వృధా అవుతుందని భయపడుతున్న రైతులు, ఈ విషయమై మండల

ఏపీఎం భానుమతి..!

ని వివరణ కోరగా మా పరిధిలో మేము పనిచేస్తున్నాము కొనుగోలు కేంద్రం ప్రారంభించడం వాస్తవమే కాకపోతే అమాలీలు రావడం లేదు..? తూకం వేయడానికి అమాలి వర్కర్లు దొరకక ఇబ్బందులు

ఎదుర్కొంటున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం అదేవిధంగా సిబ్బంది కూడా అందుబాటులో ఉంచడం జరిగింది. రైతుల దృశ్య ఆలోచించి వారికి సరిపోయే మందులు కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని తమ సిబ్బంది కానీ లేదా ఐకెపి సెంటర్ పర్యవేక్షకులు రైతులకు అందుబాటులో ఉన్నారు కేవలం హమాలీల కొరత వలన జాప్యం జరుగుతుందని తెలపడం జరిగింది.

# నామినేటెడ్ ఆశలు

పదవుల కోసం తిరగడం మొదలుపెట్టారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, సహకార మార్కెటింగ్ సమాఖ్య, రాష్ట్రస్థాయిలో మార్క్‌ఫెడ్, టెస్కాబ్‌లకు కూడా నామినేటెడ్ పాలకవర్గాలు రానుండడంతో పదవులు దక్కించుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. జిల్లాలో గత సంవత్సరంలో బీఆర్ఎస్ హయాంలో ఉన్న పాలకవర్గాల గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించింది. దీంతో కాంగ్రెస్ నేతల్లోనూ అసంతృప్తి వ్యక్తమైంది. సహకార సంఘాల

పాలకవర్గాల పొడిగింపు సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చిన ప్రతినిధులను మినహాయించి మార్పులు చేయడంతో కొందరు కోర్టుకు వెళ్లడం ప్రభుత్వానికి తలనొప్పి తెచ్చింది. ఈక్రమంలోనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించారని భావించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగానే ఫలితాలు రావడంతో సహకార సంఘాల ఎన్నికలు సులభంగానే నెట్టుకురావచ్చని భావించి డీసీసీబీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పాలకవర్గాలను రద్దుచేసి ప్రత్యేక అధికారులను నియమించారు. కొద్ది రోజుల్లోనే ఎన్నికల విధివిధానాల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో నామినేటెడ్ అంశం ముందుకు వచ్చింది.

# వరికోత అన్నదాతకు భారం

ఉండడంతో యంత్రాల యజమానులు ధరలను సైతం పెంచుతున్నారు. గత యాసంగిలో వరి కోతలు చేసే టూ వీలర్ హార్వెస్టర్ యంత్రానికి గంటకు రూ. 1,800 ఉండగా, ఇప్పుడు గంటకు 2,000 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఫోర్ వీల్ హార్వెస్టర్‌కు గతంలో రూ. 3,000 చొప్పున తీసుకోగా ప్రస్తుతం ఆ ధరను రూ. 3,200లకు పెంచారు. తడి నేలలు, నీటితో ఉన్న వ్యవసాయ స్థలాల్లో వరిని కోసేందుకు ట్రాక్ చైన యంత్రానికి గత యాసంగిలో ఒక గంటకు రూ. 3,500 వసూలు చేయగా, ప్రస్తుతం 3,700 రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నదాతలు అంటున్నారు. టూ వీలర్ హార్వేస్టర్ ఒక గంట

సమయంలో ఎకరం వరి కోస్తుందని అంచనా ఉంది. గంటకు 2,000 చొప్పున లెక్కిస్తే 3.03 లక్షల ఎకరాల్లో వరిని కోసేందుకు సుమారు రూ. 60.06 కోట్లను జిల్లా రైతులు యాసంగిలో పంట కోతలకు వ్యయం చేయాల్సి వస్తోంది. వరి కోత యంత్రాల అద్దె, ధాన్యాన్ని ట్రాక్టర్లలో తరలించేందుకు రవాణా చార్జీలు తడిసి మోపెడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసం సేకరణలో భాగంగా ఎండుగడ్డిని కట్ట కట్టేందుకు బేలర్ యంత్రాలు, గడి రవాణాకు ట్రాక్టర్ చార్జీలను యజమానులు పెంచుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్.

రెంజల్, ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించడంతో గ్రామ సర్పంచ్ ధనురి నర్సవ్వ అబ్బయ్య ఆధ్వర్యంలో ఉత్తమ మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధనురి నర్సవ్వ మాట్లాడుతూ గ్రామ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేసి వారిని అబినందించారు. ఇంకా భవిష్యత్తులో విద్యార్థులు చదువులు చదువుతూ గ్రామానికి మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సల్మాన్, వార్డు మెంబర్లు సరళ,గౌతమి,లావణ్య, అజయ్ యాదవ్, ఆశవర్కర్లు, సి ఏ లు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ.

. వేసవిదృష్ట నీటి ఎద్దడి లేకుండా చూడాలి.



రెంజల్, ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు ముదురుతున్న వేళ వార్డు మెంబర్లు అందరూ తమ తమ వార్డులో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, వార్డు మెంబర్లు, సాబీత్, గ్రామస్తులు కుర్మా సాయిలు, జాడి సాయిలు, అనిల్,గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**- ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి**
**- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 24. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి పట్టణం లోని రాజరెడ్డి గార్డెన్స్ లో కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామ, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యదర్శుల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ బలోపేతం అయినప్పుడే అన్ని ఎన్నికల్లో గెలవగలం అని అన్నారు. రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలనీ, ఈ ఎన్నికల్లో అందరు పోటీ చేసి గెలిచి కార్యకర్తలు నాయకులుగా అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో అవినీతి లేని కామారెడ్డి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నాని అందు కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేయటానికి అయినా తాను సిద్ధమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుకై ఉద్యమం చేయటానికి కూడా అందరు సిద్ధంగా ఉండాలని అన్నారు.



# తెల్లదొరలను తరిమిన తొలి చెంచు వీరులు

**- ఏప్రిల్ 25 బాయన్న, హనుమంతప్పల వర్ధంతి**

**- అక్షర భీమ్,గుమ్మడి లక్ష్మి నారాయణ**

రామారెడ్డి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)

ఈ దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న వీరుల చరిత్ర తవ్వినకొద్దీ బయటపడుతున్నది. ఎందరో మరుగునపడిన అనామక యోధుల చరిత్రకు దర్పణమే! స్వాతంత్ర్య వత్రోత్సవాల సందర్భం నుంచి ఇప్పుడిప్పుడే వెలుగు చూస్తున్న గిరిజన వీరుల పోరాట పటిమ అజరామరం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని నల్లమల అటవీ ప్రాంతంలో బ్రిటిష్ వారి చొరబాటును చెంచు జాతి గిరిజనులు ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఆదిమ గిరిజనులైన చెంచులు బాహ్య సమాజానికి దూరమైనప్పటికీ తమ హక్కుల పోరాటంలో బ్రిటిష్ వారిని సైతం తరిమికొట్టారంటే నమ్మశక్యంగా అనిపించకపోవచ్చు. కానీ చెంచు జాతి నాయకులైన కుడుముల పెద్ద బాయన్న, హనుమంతప్పలు అల్లూరి మన్యం పోరాటం (1924) ముగిసిన తదుపరి 1930 – 1938 కాలంలోనే ఆదివాసుల జీవనాధారమైన అటవీ సంపదపై కన్నేసిన బ్రిటిష్ వారిపై పోరాటం చేయక తప్పలేదు. వీరిద్దరు చెంచులలో తొలి పోరాట వీరులుగా చిరస్మరణీయులు.చెంచులలో తొలి పోరాట వీరుడైన పెద్దబాయన్న ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని తుమ్మలబయలు అనే చెంచుపెంటలో జన్మించాడు. ఆయనను పెద్ద బాయిలోడుగా కూడా పిలుస్తుంటారు. అతని తండ్రి పాపన్న చెంచులు అటవీ వనరులపైనే ఆధార పడటం కాకుండా అనాది నుండి అటవీ జంతువులను వేటాడి జీవనం సాగిస్తున్నారు. నల్లమలలోకి ప్రవేశించిన బ్రిటిష్ వాళ్ళు ఆదివాసులు ఆడవిలోకి వెళ్లకుండా ఆంక్షలు విధించారు. అటవీ ఉత్పత్తులు తెచ్చుకున్న వారిపై పన్నులు వసూలు చేసేవాళ్ళు. నల్లమల ప్రాంతమంతటా బ్రిటిష్ వాళ్ళు వారి జెండా ఎత్తడానికి సహకరించమని కోరగా.. పెద్దబాయన్న వారి జెండాలను వ్యతిరేకించి నిరసన తెలిపారు. ఇంకా ఆయన ఆదివాసీలందరిని తుమ్మలబయలు కేంద్రంగా సమావేశపరచి ‘ బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసి తరిమివేయకపోతే తమకు జీవనం ఉండదు అని తెలిపారు. పెట్టబోతుల ప్రాంతంలో ఆదివాసీలందరిని దాచిపెట్టి బ్రిటిష్ వారి నుండి తప్పించాడు. విల్లులు, బాణాలతో చెంచు యువకులను తిరుగుబాటుకు సిద్ధం చేశాడు. బ్రిటిష్ సైన్యంలో కొందరు వీరి ధాటికి



Hanumanthappa Pedda Bayyalodu

మరణించారు. దీనిని గమనించిన బ్రిటిష్ సైనికాధికారి పెద్ద బాయన్నను పట్టించిన వారికి పదివేల రూపాయలు పారితోషికం ప్రకటించారు. కానీ ఎవరూ బాయన్న ఆచూకీ చెప్పలేదు.

**చెంచులలో మరో నాయకుడు...!**

హనుమంతప్ప బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన కర్నూల్ జిల్లా కొత్తపెల్లి అనే చెంచుపెంటలో జన్మించాడు. హనుమంతప్ప మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్నాడు. బ్రిటిష్ వారు ఒక మహిళను అవమానించడం కళ్ళారా చూసాడు. అతడు బ్రిటిష్ వారిని ఎదుర్కోవడానికి ఆదివాసీలను గ్రూపులుగా విభజించాడు. బాయన్న గురించి తెలుసుకున్న హనుమంతప్ప ఆయనతో కలిసి పోరాటానికి చేతులు కలిపాడు. బ్రిటిష్ వారు వీళ్లిద్దరినీ పట్టుకోవడానికి పెద్దచెరువు మీదుగా తుమ్మలబయలు చేరుకున్నారు. అకస్మాత్తుగా సైన్యానికి చిక్కిన బాయన్న లొంగిపోయాడు. ఆ తరువాత హనుమంతప్ప కూడా దొరికిపోయాడు. వీరిద్దరినీ బ్రిటిష్ సైనికులు చెట్టుకు కట్టేసి 1938, ఏప్రిల్ 25న కాల్చి చంపారు. దేశ స్వాతంత్ర్యం కోసం, చెంచు తెగ గిరిజనుల హక్కుల కోసం కడదాకా పోరాడిన వీరి స్ఫూర్తి ఆదివాసీలందరికీ అనుసరణీయం. శ్రీశైలంలో ఏర్పాటు చేసిన చెంచుల సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ టి డి ఏ ) లో బాయన్న హనుమంతప్పల విగ్రహాలను ప్రభుత్వం నెలకొల్పింది. చెంచు వీరులకు ఇవే మా అక్షర నివాళీ.

## ప్రతిభ రత్న అవార్డును అందుకున్న డాక్టర్ బాలు

**- హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అవార్డు ప్రధానం**



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 24. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ప్రతిభా రత్న టాలెంట్ అవార్డు 2026 ను శుక్రవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ,నేషనల్ ఇన్ చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్త లు సంయుక్తంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే నని అన్నారు.తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మరిన్ని రక్త దాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు.

## వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి టీక



రామారెడ్డి ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది కి హెపటైటిస్ బి వైరస్ నుండి రక్షణ కోసం టీకా ఇవ్వడం జరిగింది.బి టీకా ముఖ్య ఉద్దేశం లివర్ కు సంబంధించిన ఒక తీవ్రమైన వ్యాధి. ఇది హెపటైటిస్ బి వైరస్ వల్ల కలుగుతుంది. చాలా ప్రమాదకరమైనది.ఈ వైరస్ ఒక మనిషి నుండి మరొక మనిషికి వ్యాపిస్తుంది.ఈ వ్యాధి సోకిన రక్తం మార్పిడి ద్వారా కలుషితమైన సూదులు వాడడం ద్వారాశరీర ద్రవాల ద్వారారోగులకు నేరుగా సేవలు అందించే ఆరోగ్య సిబ్బంది.ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. కాబట్టి వారికి టీకా తప్పనిసరి.ఆరోగ్య సిబ్బందికి హెపటైటిస్ బి టీకా రెండవ డోసులు ఇవ్వాలి.ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ జానకి, ఫార్మసిస్ట్ రాజు, ల్యాబ్ టెక్నీషియన్ పవన్, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు ఉన్నారు.

## ఎలుగుబంటి దాడి లో ఒకరికి గాయాలు

రామారెడ్డి ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)

రామారెడ్డి ంండలం రెడ్డిపేట గ్రామ శివార్ లో శుక్రవారం తెల్లవారు జామున,తండ పాఠశాలకు చెందిన మట్టు (35) వ్యక్తి పై ఎలుగుబంటి దాడి చేసింది.ఫారెస్ట్ అధికారులు ఎలుగుబంటేనని స్పష్టం చేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. దాడి జరిగిన వ్యక్తి మట్టు



ఉదయం తన భార్యతో కలిసి అడవికి వెళ్లగా, అక్కడ ఎలుగుబంటి అకస్మాత్తుగా దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి, గాయపడిన మట్టును కామారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం అతడిని హైదరాబాద్‌కు తరలించారు. అతని తలకు కుట్లు వేశారు. ఎలుగుబంటి దాడి చేసిందని తాండా నివాసితులు, స్థానికులు, అటవీశాఖ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం ఎలుగుబంటి అని స్పష్టం చేశారు.

# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభం

**పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 24: (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శు క్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉమాకాంత్ మాట్లాడుతూ..14 ఏళ్ల లోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అత్యంత అవసరమని తెలిపారు. ఈ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తుందని, బాలికలు సరైన వయస్సులో ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చని వివరించారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ వ్యాక్సిన్‌ను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, తమ కుమార్తెలను సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి టీకా



వేయించాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, పిల్లల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బి.నాగరాజు, వార్డు సభ్యులు ఫెరోజ్, నాయకులు బస్వరాజు,మోహన్, జాఫర్ వైద్య సిబ్బంది అనిత, సునీత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## బోధన్ అక్రమంగా ట్రాక్టర్ను పట్టివేత కేసు నమోదు..

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 24..**

నిజాంబాద్ జిల్లా బోధన మండలంలోని కండగావ్ మంజీరా నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్ను శుక్రవారం పట్టుకున్నట్లు తాసిల్దారు గొట్టాలు తెలిపారు డాక్టర్ను పోలీస్ స్టేషన్ కోప్పగించినట్లు ఆయన చెప్పారు ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు



# తిమ్మక్‌పల్లి గ్రామ అభివృద్ధికి మోడల్ విలేజ్ దిశగా అడుగులు





**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామ సర్పంచ్ గుర్రల లక్ష్మి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ముకర గ్రామ పంచాయతీని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా అక్కడ అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.

ముకర గ్రామంలో అమలులో ఉన్న సోలార్ సిస్టమ్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, హరిత హారం కార్యక్రమం, అలాగే సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని సర్పంచ్ మరియు గ్రామ ప్రతినిధులు సమగ్రంగా అధ్యయనం చేశారు. గ్రామ అభివృద్ధికి ఇవి ఎంతో ఉపయోగకరమని భావించి, తిమ్మక్‌పల్లి గ్రామ పంచాయతీలో కూడా ఈ పథకాలను అమలు చేస్తామని సర్పంచ్ గుర్రల లక్ష్మి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్రె పరమేష్, పాలకవర్గ సభ్యులు యాదయ్య, లక్ష్మీ లత, యాదగిరి, సురేష్, భానుమతి, స్వర్ణతో పాటు గ్రామ పెద్దలు నర్సింలు, రాజలింగం, పోచారం పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కూడా ఈ సందర్శనలో పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పొందారు.

గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అన్ని వర్గాల ప్రజలు కలిసి ముందుకు సాగాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ సందర్శన గ్రామాభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బోధన్ పట్టణంలో పాపులేషన్ సెన్సెక్స్ కార్యక్రమం



**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 24..**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు ప్రతినిత్యం అవసరంగా వాడుకునే బాత్రూములు ఇండ్లు రోడ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ప్రజలకు అవసరాలు బాత్రూంలో ఉన్నాయా రోడ్లు ఉన్నాయా తెలంగాణ రాష్ట్రంలో ఉండే ప్రజలందరికీ ఇండ్లు బాత్రూము లు ఉన్నాయా పల్లెటూరులో ఉండే వారికి కూడా సొంత ఇల్లు సొంత బాత్రూంలు ఇంటి ముందర రోడ్డు నీటి సదుపాయం అలాగే పట్టణంలో ఉండే వారికి కూడా సొంత ఇల్లు బాత్రూము లు ఉన్నాయా అందరు పరిశు భ్రంగా ఉంటున్నారా లేదా అనే అంశంపై ఈరోజు బోధన్ మండల ఎంపీడీవో ఆఫీస్ లో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో విటల్ ఎంఈఓ నాగయ్య ఫీల్డ్ ట్రైనర్ శివకుమార్ ఆర్ శివ కుమార్ బి నరేందర్ అడిషనల్ చార్జెడ్ ఆఫీసర్ మరియు ఉపాధ్యాయులు అందరూ ఇట్టి కార్యక్రమానికి హాజరయ్యారు ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇండ్లు బాత్రూంలో రోడ్లు ఉండాలని దీనిపై ఈరోజు చర్చించడం జరిగింది

# దాతలు ఆదుకోరూ..!




**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 24..**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 38వ వార్డు కు చెందిన గాజువా రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది ఇప్పటివరకు వారికి ఎవరు ఏ సహాయం చేయలేదు ఓట్ల కోసం వచ్చి ఇంటింటి తిరిగి ఓట్లు వేయండి అని అడుగుతారు తప్ప అనారోగ్యం పాలైతే ఎవరు పట్టించుకోరు ఇప్పటికైనా నా భార్య గాజువా కు నాకు క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన చికిత్స చేయించి బతికించాలని మేము వేడుకుంటున్నాం ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి మాకు సహాయం చేస్తారని ఆ భగవంతుని మేము కోరుకుంటున్నాం కొడుకున్నాడు పట్టించుకోడు కూతురికి పెళ్లి అయిపోయింది మేమిద్దరం అనదలుగా ఉంటున్నాం తిండిఉంటే సరైన టైం కి మాత్రలు వేసుకోవడం మా దగ్గర నయా పైసా లేదు ఈ క్యాన్సర్ తో చాలా బాధపడుతూ నరక శోభ అనుభవిస్తున్నాం ఎవరైనా దాతలు ఉంటే మాకు సహాయం చేయగలరని మేము కోరుకుంటున్నాం

# కళ్యాణ లక్ష్మి షాదీ వరకు చెక్కుల పంపిణీ.

**కోటగిరి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి.**

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని సి సి డి సి ఫంక్షన్ హాల్లో వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, పోతంగల్, మండలాల కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ లబ్దిదారులు 286 మందికి రూ 2,86,33,176/- చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు,పాల్గొన్న వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్దిదారులు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నమల్లారెడ్డి గ్రామంలో పంచాయతీరాజ్ దినోత్సవం



**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 24 ఏప్రిల్**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగాజాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఘనంగా గ్రామ సభ నిర్వహణకామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.

ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ భిమ్మయల లక్ష్మి రాజు అధ్యక్షత వహించగా, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించి, గ్రామ స్థాయి పాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు

## ఇందల్వాయి లో నూతన స్వీట్ హోమ్ ప్రారంభం

## అంచలు అంచలుగా ఎదగాలని సర్పంచ్ కిషన్ ఆకాంక్ష



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 24**

ఇందల్వాయి మండల కేంద్రంలో తిరుమన్ పల్లి గ్రామ సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో స్వీట్ హోమ్ పేరుతో నూతన విందాయి దుకాణం ప్రారంభమైంది. జీవనోపాధి కోసం ప్రారంభించిన ఈ వ్యాపారం ద్వారా కుటుంబానికి ఆదాయం సాధించడంతో పాటు స్థానిక ప్రజలకు నాణ్యమైన మిఠాయిలను అందించాలని ఉద్దేశంతో స్వీట్ హోమ్ లో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ. చిన్న స్థాయిలో ప్రారంభించిన ఈ వ్యాపారం అంచెలు అంచెలుగా ఎదిగి మంచి పేరు సంపాదించాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. నాణ్యత పరిశుభ్రతను కాపాడుతూ వినియోదారులకు విశ్వాసాన్ని పొందడం తమ ముఖ్య లక్షణం అని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్స్ ప్రజలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కొత్త వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ కిషన్ అన్నకు అభినందనలు తెలియజేశారు.

## కోటగిరి మండల కేంద్రంలో నేడు విద్యుత్ అంతరాయం.

**కోటగిరి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి.**

కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరి సబ్ స్టేషన్ పరిధి సంబంధించిన వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా శనివారం కోటగిరి ఎస్పీడీసీఎల్ ఏఈ సమాచారం మేరకు ఉదయము 8 గంటల నుండి 10 గంటల వరకు కోటగిరి 132 కెవి సబ్ స్టేషన్ నందు మెయింటెనెన్స్ ఉన్నందువలన విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంది కావున ప్రజలు గ్రామస్తులు వినియోగదారులు సహకరించగలరని కోరుచున్నారు

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం





**-ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి**

**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి);**
వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి అన్నారు.శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్లలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులకు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం తూకం వేసి రైస్ మిల్ కు పంపి మూడు రోజులైనా ఇప్పటికి లారీ ఖాళీ చేయలేదని, తేమ శాతం తక్కువగా వస్తుందని రైసుమిల్లర్లు లారీలు ఖాళీ చేయకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గన్ని బ్యాగులు కూడా సక్రమంగా లేవన్నారు.ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందు కు ఎలాంటి సమస్య రాకుండా సొసైటీ సిబ్బంది, అధికారులు సమన్వయం చేసుకొవాలని,కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రైస్‌మిల్లులకు తరలించి సకాలంలో వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు సీఈఓ మురళికి ఆదేశించారు.తేమశాతం పేరుతో రైస్ మిల్లర్లు రైతులకు ఇబ్బంది పెట్టడం సరికాదని వెంటనే ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ఫోన్ ద్వారా విషయాన్ని వివరించారు. రైస్ మిల్లర్ల మాయాజాలం వివరించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రైతులెవ్వరు కూడా ఆందోళన పడవద్దని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,సర్పంచులు యాదాగౌడ్, వెంకాగౌడ్,నాయకులు రాంచంద్రరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఇమాం,ప్రభాకర్,బోరంచ సాయులు,సంజీవులు,బాల్ రెడ్డి వేముల సంగయ్య,అభిషేక్, దేవకుమార్, సొసైటీ సీఈవో మురళి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుడ్ల పై పోలీసుల దాడి..

**బీర్కూర్, ప్రజాజ్యోతి,ఏప్రిల్24,**
బిర్కూర్ మండల పరిధిలోని చించోలి గ్రామ శివార్‌లో అక్రమంగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, అక్కడ పేకాటలో నిమగ్నమైన వారిని అదుపులోకి తీసుకున్నారు.
అరెస్టు చేసిన వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు మరియు రూ. 3,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై గాంబ్లింగ్ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.
ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.
ఈ విషయాన్ని బిర్కూర్ ఎస్ఐ వి.కే. రాములు వెల్లడించారు.

# క్యాసం పల్లి తండా గ్రామంలో పంచాయతీరాజ్ దినోత్సవం



**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 24 ఏప్రిల్**
జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగాజాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఘనంగా గ్రామ సభ నిర్వహణ కామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి తండా గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.
ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించి, గ్రామ స్థాయి పాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారూ

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం





**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి);**
ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాది లాంటిదని, ఆ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు.జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్వయం పాలనకు పునాది పల్లెలను శక్తివంతం చేయడంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. గ్రామాలు పచ్చదనం ఉండాలంటే ప్రతి ఒక్కరు చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. గ్రామాభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ముందుకు రావాలన్నారు.గ్రామాల్లోని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత,మురికి కాల్వల నిర్మాణం,సిసి రోడ్లు,విడీపాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆయా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. కాగా మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ల అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.

# సిరికొండలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**సిరికొండ ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 24**
మండలంలో పలు గ్రామాల్లో గోప్య తాండా గడ్కోల్ గ్రామపంచాయతీలో కార్యాలయాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది గ్రామాల సర్పంచులు భూక్య మంజులసంతోష్ నాయక్, సంద్ర లత శంకర్ లు మాట్లాడుతూ2010 సంవత్సరంలో ఏప్రిల్ 24వ తేదీని జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం గా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారు ప్రకటించారు వారు తెలిపారు గ్రామ ప్రజలకు పంచాయతీరాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళా సాధికారికత, ఆదాయ వనరుల సమకూర్చుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీల పాత్ర కీలకమని సర్పంచ్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మోహన్, ప్రశాంత్ వార్డు సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు



# అమర్లబండ గ్రామంలో పంచాయతీరాజ్ దినోత్సవం

**సదాశివనగర్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)**
జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఘనంగా గ్రామ సభ నిర్వహణసదాశివనగర్ మండలంలోని అమర్లబండ గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.
ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ బాలరాజ్ అధ్యక్షతన సెక్రెటరీ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించి, గ్రామ స్థాయి పాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారూ.



# కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

**కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీల దుష్ప్రచారాన్ని తిప్పికొడతం**

**ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కేసీఆర్ పై అసత్య ఆరోపణలు.**

**కాళేశ్వరం ప్రాజెక్టుకు క్లీన్ చిట్ - తెలంగాణ రైతాంగం సాధించిన విజయమిది.**

**కాళేశ్వరం రివర్స్ పంపింగ్ (ఎస్సారెస్పీ పునరుజీవం ) లేకపోతే వరద కాలువలు నీళ్లు వచ్చేవా?**

**రైతుల పక్షాన పోరాటం ఆపేది లేదు, తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే గుణపాఠం తప్పదు.**

**ఏర్గట్ల మండల బి.ఆర్ఎ.స్ నాయకులు.**



ప్రజా జ్యోతి, ఏర్గట్ల:

కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై, హరీష్ రావు పై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గట్టి చెంపపెట్టులాంటిదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఏర్గట్ల మండల పార్టీ ఆఫీస్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్. నాయకులు మాట్లాడారు.గత రెండున్నర సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను ఈ తీర్పు పూర్తిగా ఖండించిందన్నారు. ఈ తీర్పుతో తెలంగాణ ప్రజలకు, రైతులకు అసలు నిజం తెలిసిందని పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు మొత్తం అయినా ఖర్చు సుమారు రూ. 94 వేల కోట్లు అయితే , లక్ష కోట్ల అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేయడం కాంగ్రెస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే ఒక్క మెడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు అని అందులో 21 పంపు హౌజ్ లు, 15 సబ్ స్టేషన్ లు, రిజర్వాయర్లు, వందల కి. మీ సొరంగాలు, వేల కి. మీ కేనాల్స్, పిల్లకాలువలు, విజయవంతంగా కే.సి.ఆర్ నిర్మించారని గుర్తుచేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగానే ఎస్సారెస్పీ పునరుజీవం (కాళేశ్వరం రివర్స్ పంపింగ్ ) ప్రాజెక్ట్ నిర్మించారని అన్నారు.ఈ ప్రాజెక్టు వల్లనే ఇటీవల జనవరి, ఫిబ్రవరి నెలల్లో కాకతీయ కాలువ, వరద కాలువల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయిన సందర్భంలో బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల ప్రాంతాల్లో పంటలు ఎండిపోకుండా కాపాడగలిగామని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చొరవతో రివర్స్ పంపింగ్ ద్వారా రైతులకు నీరు అందించగలిగామని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగమైన రివర్స్ పంపింగ్ లేకుంటే వరద కాలువకు నీళ్లు ఎక్కడ నుండి వచ్చేవో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పగలుగుతారా అని ప్రశ్నించారు.

కేవలం కేసీఆర్ ను బద్నాం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగం చేస్తోందని విమర్శించారు. మేడిగడ్డ వద్ద 84 పిల్లర్లలో కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినప్పటికీ, వాటిని మరమ్మతు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్, బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నాయని విమర్శించారు.

ఘోష్ కమిషన్ నివేదికను కోర్టు తిరస్కరించడంతో, కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైందని తెలిపారు. ఈ తీర్పును తెలంగాణ రైతాంగ విజయంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను మానుకుని, కాళేశ్వరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

రాబోయే రోజుల్లో ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జలాల్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజా జ్యోతి, బాల్కొండ:

బాల్కొండ మండలంలోని జలాల్పూర్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరశీ గ్రామ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే దొరుకుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య కొరకు ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు, పాఠశాల అభివృద్ధి కొరకు తన వంతుగా పాఠశాల రెండు అదనపు గదుల కొరకు కృషి చేస్తానన్నారు తదుపరి మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధమికరిస్తుందని నర్సరీ నుంచి కాలేజీ స్థాయి వరకు కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ని 2026 27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నారని, 2026-26 రాబోయే విద్యా సంవత్సరంలో నర్సరీ నుండి అనగా ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి కాలేజీ స్థాయి వరకు సీఎం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభిస్తున్నట్లు అంతేకాకుండా వారానికి మూడు రోజులు విద్యార్థులకు పాలు మరియు మరో మూడు రోజులు రాగి జావా తో పాటు ఉదయం అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు, అంతేకాకుండా వచ్చే విద్యా సంవత్సరంలో జలాల్పూర్ గ్రామంలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పసుల అభిమన్యు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సర్కారు పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పట్టుదల, క్రమశిక్షణతో చదువుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ, సభ్యులు కిషన్, వార్డు సభ్యులు, దేవాదాయ కమిటీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మధు,కృపాని అంగన్వాడీ టీచ,ర్లు సంధ్య, తదితరులు పాల్గొన్నారు.





# వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఆగ చాట్లు



ప్రజా జ్యోతి, బాల్కొండ :

బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలోని అనేక గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కడ్తా పేరుతో ఒక్కో వడ్ల సంచికి 2 నుండి 3 కిలోలు నొక్కేస్తున్నారని ఉమ్మడి జిల్లా రైతు సంఘాల వారూ ఆవేదన వ్యక్తం చేసారు.నియోజక వర్గశీ లో ప్రతి వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కుప్పలు కుప్పలుగా పేరుకు పోతున్నాయి, వడ్లను కొనడానికి కోపరేటివ్ సంఘాల అధికారులు కొనుగోలు కేంద్రం సిబ్బంది కడ్తా తాల పేరుతో ఒక వడ్ల సంచికి ఒకటి నుండి మూడు కిలోల వరకు కడతాల పేరుతో దోపిడీ చేస్తున్నారు ఇదిలా ఉండగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులతో సన్న వడ్లు వద్దు" దొడ్డు వడ్లు తేవాలని కోరితే దొడ్డు వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుక వెళ్లగా తీసుకువెళ్లగా దొడ్ల వడ్లలో తేమా ఉందని కొనుగోలు చేయకుండా నిలిపివేస్తున్నారు సన్నబడ్లు తీసుకు వెళితే ఒక బ్యాగు సంచికి కడ్తా పేరుతో రెండు కిలోల కడతా ఇస్తేనే కొనుగోలు చేస్తామని భేరసారాలు చేయడంతో రైతులు తమ వడ్లని కుప్పలుగా పోసి రెండు నెలలైనా ఇంతవరకు పడ్లను కొనుగోలు చేయడం లేదని రైతులు ఆందోళనలో ఉన్నారు ఒకవేళ వర్షం పడితే తమ పరిస్థితి ఏమిటని రైతులు కొనుగోలు కేంద్రాల వివాహకుల్ని ప్రశ్నిస్తున్నారు పడతా కడ్తా ఎక్కువ ఇస్తే వండుకుంటామని నిర్వాహకులు ముఖం మీదే అనడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు.జిల్లా యంత్రాంగం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొంటున్నామని చెప్పుతున్న వాస్తవానికి వడ్ల కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు చేస్తున్న జాప్యానికి పొంతన కుదరటం లేదు.

# అనుమతి లేకుండా ఇసుక రవాణా

# ఇందల్వాయి ట్రాక్టర్ సీజ్ డ్రైవర్ పై కేసు

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 24

ఇందల్వాయి మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పోలీసులు అడ్డుకొని ట్రాక్టర్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం అందడంతో తనిఖీలు చేపట్టగా ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. వెంటనే చర్యలు తీసుకుని ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని డ్రైవర్ పై కేసు నమోదు చేసామని ఎస్ఐ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతులు తీసుకొని మాత్రమే ఇసుక రవాణా చేయాలని స్పష్టంగా సూచించినప్పటికీ కొందరు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక రావన్న పై పోలీసులు తనిఖీలు కొనసాగుతాయని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు

